క్లుప్తంగా

దుస్తుల పంపిణీ

కొయ్యలగూడెం: గవరవరంలోని వెంకయ్య పాలెం రోడ్డులో ఉన్న శ్రీ కంచి కామాక్షి విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం భవనం వద్ద పారిశుధ్య కార్మికులకు సోమవారం దుస్తులు పంపిణీ చేశారు. కాత్యాయిని పీఠ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ దాసరోజు శ్రీనివాస్ రూ.20 వేల సౌజన్యంతో పరింపూడి పంచాయతీ పరిధికి చెందిన 30 మంది పారిశుధ్య కార్మికులకు ఈ సహాయాన్ని అందించారు. తుపాను నేపథ్యంలో గ్రామంలో ఏర్పడిన ముంపును ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరిస్తూ పారిశుధ్య కార్మికులు చేస్తున్న కృషిని సంఘ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు దార్ల రాంబాబు, జువ్వాది శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

వేలేరుపాడు: పెరాలసిస్‌తో బాధపడుతున్న కోయమాదారం గ్రామానికి చెందిన కోర్సా మంగరాజుకు ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రూ.13 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ నాయకులు మంగరాజు, బంధం వీరబాబు, పూణెం సుందర్, కట్టం రామ్మూర్తి, కుంజ రాముడు, సోడే విశాల్, సర్పంచ్ కట్టం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జీవో 117ను రద్దు చేయాలి

జంగారెడ్డిగూడెం: జీవో నంబర్ 117ను వెంటనే రద్దు చేసి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఏపీటీఎఫ్ నాయకులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఏపీ టీచర్స్ ఫెడరేషన్ జంగారెడ్డిగూడెం జోన్ సమావేశం జోనల్ కన్వీనర్ యూవీ నరసింహరాజు అధ్యక్షతన జంగారెడ్డిగూడెంలోని మండల ప్రాథమిక పరిషత్ పాఠశాల నందు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రెడ్డిదొర మాట్లాడుతూ జీవో నంబర్ 117ను వెంటనే రద్దు చేయాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో తెలుగు, ఆంగ్ల మాధ్యమాలను కొనసాగించాలన్నారు. జోన్ చైర్మన్ యూవీ నరసింహరాజు మాట్లాడుతూ 12వ పీఆర్‌సీ అమలు జాప్యం అవుతున్నందున ఐఆర్ ప్రకటించాలన్నారు. పీఎఫ్, ఏపీజీఎల్ఐ రుణాలను సకాలంలో మంజూరు చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు.

ధరలు తగ్గించాలని ధర్నా

కొయ్యలగూడెం: పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ నాయకులు సోమవారం రాజవరం పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం సచివాలయ కార్యదర్శికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ, మండల కార్యదర్శి జిమ్మి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు, నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, దీంతో సామాన్య మానవుడు బతకాలంటే కష్టతరంగా మారిందని అన్నారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి రేల నరసింహారావు, యర్రావుల గాంధీ, మణమ్మ, పీతల సత్యనారాయణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సహాయం

ద్వారకాతిరుమల: జి.కొత్తపల్లిలో ఇటీవల మృతిచెందిన రేవూరి సుబ్బారావు కుటుంబానికి స్థానిక ఎంపీటీసీ బిరుదుగడ్డ బజారయ్య సోమవారం రెండు బియ్యం బస్తాలు, ఒక ఉల్లి బస్తా, అలాగే 15 కేజీల మంచినూనె డబ్బాతో పాటు రూ.1000 ఆర్థిక సహాయంగా సుబ్బారావు కుమారుడు మల్లేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పున్నమి కృష్ణ, పొంగులేటి సంతోష్, బోర్డర్ రవి, రేవూరి ఏసు, రేవూరి వెంకన్న, నాగార్జున , శంకర్, వెంకటేష్, రమేష్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

మహానేతా.. నిన్ను మరువలేం

చింతలపూడి: మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని సోమవారం వాడవాడలా వైఎస్సార్ సీపీ పార్టీ శ్రేణులు, వైఎస్సార్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చింతలపూడి ఫైర్‌స్టేషన్ సెంటర్ వద్ద వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు, పార్టీ మండల అధ్యక్షురాలు జగ్గవరపు జానకిరెడ్డి, జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్, ఎంపీపీ డా బి రాంబాబు నాయక్, పార్టీ నాయకులు వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. ఎస్ దుర్గారావు, సర్పంచ్‌లు శివరామకృష్ణ, వెంకట్రావు, చుండూరి నాగేశ్వరరావు, యర్రంశెట్టి రామకృష్ణారావు, ఎం ఇమ్మానియేలు, కె దినేష్‌రెడ్డి, ఎస్ భరత్‌రెడ్డి, ఆతుకూరి సుబ్బారావు, గోలి చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ దుర్గారావు, రామరాజునాయక్, ఎస్‌డీ హాజీ తదితరులు పాల్గొన్నారు. యర్రంపల్లి గ్రామంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షురాలు జగ్గవరపు జానకిరెడ్డి మహానేత రాజన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చింతంపల్లి, రేచర్ల, పోతునూరు, ప్రగడవరం గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు.



కామవరపుకోట: రాజన్నకు నివాళులు అర్పిస్తున్న విజయరాజు, పార్టీ శ్రేణులు



చింతలపూడి: యర్రంపల్లిలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం



జంగారెడ్డిగూడెం: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు



జంగారెడ్డిగూడెం రూరల్: పుట్లగట్లగూడెంలో మహానేతకు నివాళులు



కొయ్యలగూడెం: చొప్పరామన్నగూడెంలో వైఎస్సార్‌కు నేతల నివాళి

జనం మెచ్చిన నేత

జంగారెడ్డిగూడెం: జనం మెచ్చిన నేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. సోమవారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని పలు కూడళ్లలో ఉన్న వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక గంగానమ్మ గుడి సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ కాంస్య విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, పోలవరం నియోజవర్గ పరిశీలకులు జెట్టి గురునాథరావు మాట్లాడుతూ ప్రజాసంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిన మహనీయుడు వైఎస్ అని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం అనేక మంది జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీవీఆర్ చౌదరి, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు ముప్పిడి ఆంజనేయులు, కంచర్ల వాసవీరత్నం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, పట్టణ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, మహిళా కార్యదర్శి కాసర తులసిరెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు

జంగారెడ్డిగూడెం రూరల్: జంగారెడ్డిగూడెం మండలంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీనివాసపురంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, పుట్లగట్లగూడెంలో వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. లక్కవరంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ నాయకులు బడేటి సత్యనారాయణ, నిమ్మ గురునాథరెడ్డి, దల్లి నాగేశ్వరరావు, వందనపు సూర్యప్రకాశరావు, సర్పంచ్‌లు యడ్లపల్లి రాధిక, గెల్ల వెంకటరమణ, ఉపసర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావు, ఎంపీటీసీ జుజ్జువరపు తాతారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం

కామవరపుకోట: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివని వైఎస్సార్‌సీపీ చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు అన్నారు. సోమవారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా స్థానిక కొత్తూరు బస్టాండ్ ఎదురుగా వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ సొసైటీ చైర్మన్ సాయినా కనకరాజు ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మిడతా రమేష్ బాబు, సర్పంచ్‌లు పాన్నాల అనిత, కరిపోతు అనూష భాగ్యరాజ్, పార్టీ శ్రేణులు రాయంకుల సత్యనారాయణ, మేడూరి రంగబాబు, మేరుగు బాబురావు, బండెల ప్రభాకర్, నల్లూరు ప్రభాకర్‌రావు, ఎస్‌కే కరీముల్లా, వెలగలేటి సుందరాకాండ, ఇమ్మడి రాంబాబు, సాయిల స్వాతి పాల్గొన్నారు.

వైఎస్‌కు భారతరత్న ప్రకటించాలి

కొయ్యలగూడెం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి భారతరత్న పురస్కారం ప్రకటించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు పేర్కొన్నారు. సోమవారం రాజవరంలోని మహానేత విగ్రహం వద్ద గ్రామ కన్వీనర్ అనంతల సుబ్బారావు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. అంకాలగూడెంలోని మహానేత విగ్రహం వద్ద ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ తాడిగడప రామకృష్ణ, ఏలేటి చంద్రం, చొప్పరామన్నగూడెంలో తగరం ఆశీర్వాదం, కూనపోము రామ్మోహన్, గవరవరంలో గ్రామ కన్వీనర్ చీమకుర్తి సత్యనారాయణ, యర్రంపేటలో విగ్గిన రామకృష్ణ, చింతలపూడి కిషోర్ కొయ్యలగూడెం వైఎస్సార్ విగ్రహం వద్ద సంకుకొండ, ఏలేటి భాస్కర్ దళితవాడలోని వైఎస్సార్ విగ్రహం వద్ద పూలపల్లి రవి, పూసల రాజేష్, వైఎస్సార్ నగర్‌లోని మహానేత విగ్రహం వద్ద ఎంపీపీ గంజిమాల రామారావు, మాజీ ఎంపీపీ మట్టా సత్తిపండు, గంగవరం, బోడిగూడెం, సరిపల్లి, పొంగుటూరులో వైఎస్సార్ సీపీ నాయకులు మహానేత విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

సంక్షేమ ప్రదాత వైఎస్సార్

కుక్కునూరు: పేదలకు సంక్షేమ పథకాలను చేరువ చేసిన సంక్షేమ ప్రదాత దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ నాయకులు కొనియాడారు. సోమవారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా కుక్కునూరు ప్రధాన సెంటర్‌లోని మహానేత విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాడిద రామచంద్రం, యూత్ అధ్యక్షుడు రాయి రవి, ఏఎంసీ డైరెక్టర్ మాదిరాజు వెంకన్నబాబు, రావు వినోద్, కుచ్చర్లపాటి కృష్ణంరాజు, చిన్న నరసింహరాజు, రాయి సత్యనారాయణ, గంజి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలవరం రూరల్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాలు పోలవరం మండలంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పోలవరంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ, కొత్తపట్టిసీమలో మైగాపుల దుర్గాప్రసాద్, గూటాలలో సుంకర అంజిబాబు, ఎల్ఎన్‌డీపేటలో ధూళి బాపిరాజు వైఎస్సార్ విగ్రహాలకు నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాడుం శ్యామ్, కోరసిక శ్రీను, పాదం రాజబాబు, అక్కాబత్తుల రాజు, కడితాలరాజు, బండారు అప్పారావు, అడ్డగర్ల సాయిబాబ, వలవల బాలాజీ, ఎంపీటీసీ దెగపాటి హరిరామకృష్ణ, పి.శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

టి.నరసాపురం: దివంగత నేత వైఎస్సార్ వర్ధంతిని సోమవారం మండలంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా టి.నరసాపురంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శ్రీనురాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే రాజుపోతేపల్లి గ్రామంలో పార్టీ నాయకులు బొంతు అంజిబాబు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, పండ్లు పంపిణీ చేశారు. కృష్ణాపురంలో వైఎస్సార్ చిత్రపటానికి పార్టీ నాయకుడు వేణు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టి.నరసాపురంలో జరిగిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పార్టీ నాయకులు దేవరపల్లి సీతామప్రసాద్, కటకం మల్లికార్జునరావు, సర్పంచ్ సునంద, ఎంపీటీసీ నార్లపాటి వెంకట్రావు, సుదయ్య పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు వైఎస్సార్

ద్వారకాతిరుమల: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడని రాష్ట్ర మాజీ హోం శాఖామంత్రి తానేటి వనిత అన్నారు. ద్వారకాతిరుమల, గుణ్ణంపల్లి గ్రామాల్లో సోమవారం జరిగిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి ఆమె పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సంక్షేమ సారథిగా పేదల పాలిట ఆపద్బాంధవుడిగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలన సాగించారని అన్నారు. పంగిడిగూడెంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు పెద్దెత్తున జరిగాయి. ద్వారకాతిరుమలలో జరిగిన కార్యక్రమంలో పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, నాగేశ్వరరావు, ఉక్కుర్తి వెంకట్రావు, రుద్ర శివాజీ, అలాగే గుణ్ణంపల్లిలో ముల్లంగి నీలకంత రెడ్డి, పంగిడిగూడెంలో ప్రత్తిపాటి మహాలక్ష్మడు, గుమ్మడి శ్రీను తదితరులు ఉన్నారు.

హరితాంధ్ర సృష్టికర్త వైఎస్సార్

కొయ్యలగూడెం: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి కారణజన్ముడు అని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు వ్యాఖ్యానించారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా బుట్టాయిగూడెంలోని మహానేత విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాలరాజు మాట్లాడుతూ పేదవాడి గుండె చప్పుడు తెలిసిన ప్రజా నాయకుడు వైఎస్సార్ అని అన్నారు. హరితాంధ్ర సృష్టికర్తగా రాజశేఖరరెడ్డి ప్రజా హృదయాల్లో పది కాలాలపాటు నిలిచిపోతారన్నారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు పాలు, పండ్లు పంచిపెట్టారు. వైస్ ఎంపీపీ గుగ్గులోతు మోహన్‌రావు, మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీ, ఎంపీటీసీ తెల్లం రమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరేటి సత్యనారాయణ, తెల్లం చిన్నారావు, తాళ్లూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



బుట్టాయిగూడెం: వైఎస్‌కు నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

సంక్షేమ పథకాలకు ఆద్యుడు వైఎస్సార్

లింగపాలెం: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని లింగపాలెం మండలంలో సోమవారం ఘనంగా జరుపుకన్నారు. ధర్మాజీగూడెం, మఠంగూడెం, లింగపాలెం గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంభం విజయరాజు మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు రాజశేఖర్‌రెడ్డి ఆద్యుడు అని, ఆయన్ను ఈ తరం నేతలు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం ధర్మాజీగూడెంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ప్రజలకు అన్నదానం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ లింగపాలెం మండల అధ్యక్షుడు కొటారి మోహన్, ఎంపీపీ మునునూరి వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ మట్టా సురేష్, కొత్తూరు మౌనిక రమేష్, లింగపాలెం సర్పంచ్ తగరం హేమలత, మఠంగూడెం సర్పంచ్ పింగల ప్రసాద్, లింగపాలెం, ధర్మాజీగూడెం సొసైటీ మాజీ చైర్మన్లు భీమిరెడ్డి సోమిరెడ్డి, ఉప్పలపాటి వరప్రసాద్, వైఎస్సార్‌సీపీ ముఖ్య నేత మునునూరు వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.



లింగపాలెం: ధర్మాజీగూడెంలో అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం



కొయ్యలగూడెం: కన్నాపురం రోడ్డులో మహానేత వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



కుక్కునూరు: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



పోలవరం: వైఎస్సార్‌కు నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ



టి.నరసాపురం: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డికి నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

సొమ్ము దేవస్థానం సిబ్బందిది.. సోకు టీడీపీ నాయకులది..



వాహనాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఆలయ ఈవో త్రినాథరావు, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి

ద్వారకాతిరుమల: విజయవాడలోని వరద బాధితులకు అందిస్తున్న సహాయంలో టీడీపీ నాయకుల అత్యుత్సాహం హాస్యాస్పదంగా ఉంది. దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఆ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణల ఆదేశాల మేరకు దేవస్థానం సిబ్బంది ఒక రోజు జీతం వెచ్చించి 15 వేల పులిహోర ప్యాకెట్లు, 15 వేల వాటర్ ప్యాకెట్లను విజయవాడకు తరలించేందుకు సిద్ధం చేశారు. అయితే గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు, మండలానికి చెందిన కొందరు టీడీపీ నాయకులు ఈ సందర్భంగా అత్యుత్సాహాన్ని ప్రదర్శించారు. సిబ్బంది జీతం సొమ్ముతో పంపిస్తున్న ప్రసాదం, వాటర్ ప్యాకెట్లు ప్రభుత్వం తరఫున పంపుతున్నట్లుగా ఒకింత బిల్డప్ ఇచ్చారు. వాటిని తరలిస్తున్న వాహనాలకు ఎమ్మెల్యే ఫ్లెక్సీ కట్టి హడావుడి చేశారు. ఆ వాహనాలను శ్రీవారి దేవస్థానం ఈవో వేండ్ర త్రినాథరావు, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజులు జెండా ఊపి ప్రారంభించారు. అయితే అక్కడున్న దేవస్థానం సిబ్బంది టీడీపీ నాయకుల తీరు సొమ్ము ఒకడిది... సోకు ఒకడిది అన్న చందంగా ఉందని, తమ ఒకరోజు జీతంతో బాధితులకు అందిస్తున్న ఆహారాన్ని వారు ఇస్తున్నట్లు హడావుడి చేయడం ఏంటని గుసగుసలాడారు.

మాజీ మంత్రి వనిత పరామర్శ

ద్వారకాతిరుమల: మద్దులగూడెంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గంజి మురళీ కుటుంబాన్ని రాష్ట్ర మాజీ హోం మంత్రి తానేటి వనిత సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మురళీ చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే మాజీ ఎంపీపీ రామన్నగూడెం వైఎస్సార్‌సీపీ నాయకుడు కేతా పుల్లయ్య ఆదివారం అర్థ రాత్రి సమయంలో మృతిచెందారు. ఉదయం ఆయన మృతదేహాన్ని సందర్శించిన మాజీ మంత్రి వనిత నివాళులు అర్పించారు. అనంతరం పుల్లయ్య కుటుంబసభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో చెలికాని రాజబాబు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, పార్టీ మండల అధ్యక్షుడు ప్రతాపనేని వాసు, చెలికాని బుల్లియ్య, బొండాడ వెంకన్నబాబు, యాచమనేని నాగేశ్వరరావు, చెలికాని ప్రవీణ్, దాసరి రాంబాబు, పాకలపాటి భీమేశ్వరరావు, చెరుకూరి ప్రసాదరావు తదితరులున్నారు.

ముంపు పొలాల పరిశీలన

కుక్కునూరు: భారీ వర్షాలకు, కిన్నెరసాని వాగు వరదతో ముంపునకు గురైన వరి పొలాలను సోమవారం మండల వ్యవసాయ అధికారి రెంటపల్లి బాలాజీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. పొలాల్లో నీరు నిలవకుండా మురుగునీటి పారుదల వసతిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మరలా సాధారణ పరిస్థితులు వచ్చిన తర్వాత పిలకలు కట్టే దశలో నీరు బయటకు తీసిన వెంటనే ఎకరాకు 20 కిలోల యూరియా, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ పైపాటుగా వేయాలని సూచించారు. ఈ వాతావరణంలో ఆశించే తెగుళ్ల నివారణకు లీటరు నీటికి 1 గ్రా. కార్బెండిజం లేక 2 గ్రా కార్బెండిజం, మాంకోజెబ్ కలిపి పిచికారీ చేయాలన్నారు.

రెండో రోజూ జలదిగ్బంధంలోనే గ్రామాలు

వేలేరుపాడు: మండలంలోని అనేక గ్రామాల్లో సోమవారం కూడా వరద పరిస్థితిలో మార్పు లేదు. రహదారులు పూర్తిగా పాడైపోవడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం ఉదయం నుంచి సోమవారం ఉదయం వరకు 17 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలుపుతున్నారు. గోదావరి వరద ప్రభావంతో 18 గిరిజన గ్రామాలు, వాగులు పొంగడంతో మరో ఆరు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. మండలంలోని టేకూరు, యడవల్లి, ఎద్దెల వాగుల వంతెనలు నీట మునిగే ఉన్నాయి. ఎద్దెల వాగు వంతెన వద్ద అధికారులు దేశీయ బోట్‌ను ఏర్పాటు చేయగా, గ్రామాల ప్రజలు ఈ బోట్‌పై దాటుతున్నారు.

ఆహార ప్యాకెట్ల పంపిణీ

జంగారెడ్డిగూడెం: విజయవాడ వరద బాధితులకు జంగారెడ్డిగూడెం సూర్యకిరణ్ కళ్యాణ మండపం, అలపాటి గంగాభవానీ కళ్యామండపంలో వంటలు తయారుచేసి ఆహార ప్యాకెట్లు ప్యాకింగ్ చేసి పంపించారు. ఈ ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి పరిశీలించారు. జేసీ ఆదేశాల మేరకు సోమవారం ఇక్కడ నుంచి 20 వేల వెజిటేబుల్ బిర్యాని ప్యాకెట్లు సిద్ధం చేసి విజయవాడకు పంపినట్లు తహసీల్దార్ స్లీవజోజి తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఎస్.నరేంద్రకుమార్, ఎంపీడీవో జీవీ ప్రసాద్, ఆర్డీవో మదని, ఐటీడీఏ ఈఈ కుమార్, రెవెన్యూ, పీఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : పట్టణంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు పలు రకాల ఆహార పదార్థాలను పంపారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వందనపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వ్యాపారులు దుప్పట్లు, బిస్కట్లు, అగ్గిపెట్టెలు, కొవ్వొత్తులు, పండ్లు, కూల్ డ్రింక్స్, ఇతర నిత్యావసర సరకులను పంపారు. సీటీవో బి.వినోద్ కుమార్, డీఎస్పీ రవిచంద్ర చేతుల మీదుగా విజయవాడ వరద బాధితులకు సుమారు. రూ.1.50 లక్షల విలువైన వస్తువులను పంపినట్లు ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు వెల్లడించారు. సుబ్రహ్మణ్యం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆపిల్స్‌ను అందజేశారు.

మహానేత వర్ధంతిలో అపశ్రుతి



వీరయ్య మృతదేహం

కొయ్యలగూడెం: దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిలో అపశ్రుతి చోటుచేసుకుంది. రాజవరం గ్రామంలో సోమవారం మహానేత వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌కు నాయకులతో కలిసి నివాళులర్పిస్తుండగా తమ్మిర్సి మీసాల వీరయ్య (60) ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. వెంటనే స్థానిక ప్రైవేటు వైద్యులు అక్కడికి వచ్చి ఆయన్ను పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. వీరయ్య వైఎస్సార్ వీరాభిమానిగా గ్రామంలో గుర్తింపు పొందాడు. మీసాల వీరయ్య మృతదేహానికి సర్పంచుల ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏలేటి చిన్న తుక్కయ్య, పార్టీ శ్రేణులు నివాళులర్పించారు. వీరయ్య కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు తెలిపారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.